

# సస్పెన్స్

తమ్మిశెట్టి భుజంగరావు

"మీరు మందు కొడ్తారా?" సూటిగానైనా ఎంతో మర్యాదగా అడిగాడు సుందరి తండ్రి చలపతి తనెదురుగా సోఫాలో దర్జాగా కాలుమీద కాలేసుకుని కూర్చున్న బుచ్చిబాబుని ఆపాదమస్తకం పరీక్షగా చూస్తూ.

"ఆ వాసనంటేనే నాకసలు గిట్టదండి" అన్నాడు సడన్‌గా ముక్కు మూసుకుంటూ బుచ్చిబాబు.

"పోనీ సిగరెట్టు, చుట్ట వగైరా?"

"నో డాట్! నో క్వశ్చనాఫ్ స్మోకింగండి!"

"మరి చతుర్ముఖ పారాయణం?"

"నిజానికి పేకలో ఎన్ని ముక్కలుంటాయో కూడా నాకు తెలియదండి"

"పోనీ.. పాన్‌పరాగ్, గుట్కా ఎట్‌సెట్రా?"

"ఆ పేర్లు వింటేనే నాకు డోకు వచ్చేస్తుందండి" అంటూ అక్కడే వాంతి చేసుకోబోయి అతికష్టం మీద కంట్రోలు చేసుకున్నాడు.

"ఎట్‌లీస్టు కిళ్ళీ, వక్కపొడైనా?"

"అమ్మతోడు. అటువంటి అలవాట్లు మా ఇంటా వంటా లేవండి" నొక్కి వక్కాణించి చెప్పాడు బుచ్చిబాబు.

"ఏ క్వాలిఫికేషనూ లేకుండా ఎలాగయ్యా?" బుచ్చిబాబునే సూటిగా చూస్తూ అడిగాడు చలపతి పెదవి విరుస్తూ.

"అంటే?" బిక్కమొహం వేస్తూ అడిగాడు బుచ్చిబాబు.

"మినిమమ్ క్వాలిఫికేషన్లు కూడా లేకుండా ఈ హైటెక్ కాలంలో మా సుందరినే పెళ్ళాడాలని ఎలా నిర్ణయించుకుని మా ఇంటికొచ్చారు?" తన మనస్సులోని మాటను కరకుగా బయటపెట్టాడు బుచ్చిబాబుని కాస్తంత ఎగతాళిగా చూస్తూ చలపతి.

ఆ మాటలకు బుచ్చిబాబు బిక్కచచ్చిపోలేదు. చిద్విలాసంగా నవ్వొకటి విసిరి "మీరు చెప్పిన అల్లాటప్పా, సాదీసీదా టైపు క్వాలిఫికేషన్లేమీ లేవన్నానేగానీ, నా కసలే క్వాలిఫికేషనూ లేదనలేదుగా?" అంటూ నర్మగర్భంగా నవ్వుతూ ఆగాడు బుచ్చిబాబు.

నిజానికి బుచ్చిబాబు కేవలం ఇరవై నాలుగు గంటల ముందు మాత్రమే సుందర్ని చూడడం జరిగింది. చూడగానే 'లవ్ షాక్' కు గురయ్యాడు. ఆ షాక్ నుండి తేరుకున్న వెంటనే సుందరి వేరెబౌట్సు కనుక్కుని సంతోషంగా ముందుకు ప్రొసీడైపోయిన ఫలితమే ఇప్పుడు జరుగుతున్న పెళ్ళిచూపుల తతంగం.

"తమకున్న ఆ గుడ్ క్వాలిఫికేషనేంటో సెలవిస్తారా?" ఎందుకైనా మంచిదని ఎంతో డిగ్నిఫైడ్‌గా అడిగాడు చలపతి.

తనకున్న క్వాలిఫికేషన్ గురించి తాపీగా బుచ్చిబాబు చెప్తుంటే దిగ్విజయంగా ఎవరెస్టు శిఖరం ఎక్కి దిగొచ్చినంత సంబరపడిపోయాడు చలపతి.

వెంటనే బుచ్చిబాబుని బ్రహ్మానందంతో కౌగలించుకోబోయి తన కూతురికి అన్యాయం చేసినవాడినౌతానేమోననే భయంతో కాబోలు వెనక్కి తగ్గి "అనవసరంగా మనస్సులో మిమ్మల్ని బోల్డు తిట్టుకున్నాను కదండి!" అని మనస్సులోనే అనుకుంటూ "మీ క్వాలిఫికేషన్ గురించి ముందే చెప్పి వుండాల్సింది. పొరపాటున మిమ్మల్ని మిస్ అండర్‌స్టాండు చేసుకున్నాను." అన్నాడు ఎంతో బాధపడుతున్నవాడిలా. "ఫర్వాలేదండి!" అని పైకి అన్న బుచ్చిబాబు "నేను మిమ్మల్ని పైకే ముఖం పక్కకు తిప్పుకుని మరీ తిట్టిన బండ బూతులు మీకు వినబడకపోవడం నిజంగా నా అదృష్టం" అని మనసులోనే అనుకున్నాడు.

బుచ్చిబాబు క్లాలిఫికేషన్ గురించి విన్నప్పట్నుండీ ఆనందంతో కాలు చెయ్యి ఆడని చలపతి, బుచ్చిబాబునలాగే వదిలేస్తే ఏ ఆడపిల్ల తండ్రో ఎగరేసుకుపోతాడోననే భయంతో అప్పటికప్పుడు పంతులుగార్ని పిలిపించి అతి దగ్గర్లో ఉండేట్లు పెళ్ళిముహూర్తం పెట్టించేశాడు.

* * *

పెళ్ళిపీటల మీద సుందరి మెడలో ముచ్చటగా మూడు ముళ్ళు వేసిన బుచ్చిబాబుని మురిపెంగా చూస్తూ "ఇందాకనే మీ క్వాలిఫికేషన్ గురించి మా నాన్నగారెంతో గొప్పగా చెప్పారు. ఇంతకుముందే మీ గురించి తెలుసుంటే మా ఫ్రెండ్సందర్నీ పెళ్ళికి ముందే మీకు పరిచయం చేసి మీతో ఆటోగ్రాఫులిప్పించి మరీ ఆనందపడేదాన్ని" అంది మెల్లగా తలొంచుకునే.

"అందుకనే చెప్పలేదు" అన్నాడు బుచ్చిబాబు తమనెవరైనా గమనిస్తారేమోననే సిగ్గుతో ముక్కు గోక్కున్నట్లు చేతిని నోటికడ్డుగా వుంచుతూ.

"అంటే?"

"ఆటోగ్రాఫులు ఇచ్చి.. ఇచ్చి... నా చేయి పడిపోతే? నీ మెళ్ళో ఎలా మూడుముళ్ళు వెయ్యగలను చెప్పు? నిజంగా అలా జరిగుంటే మన పెళ్ళి వాయిదా పడుండేది. అప్పుడు ఏ ఆడపిల్ల తండ్రో నన్ను కిడ్నాప్ చేసేవాడు. అందుకనే మీ నాన్నగారు ముందు చూపుతో అర్జంటుగా ముహూర్తం పెట్టించడం జరిగిందన్నమాట?" అన్నాడు పెదవులు

కదపకుండానే మాట్లాడుతూ.

"మంచిపని చేశారు" అంది సుందరి నేలచూపులు చూస్తూ.

"నేనా? మీ నాన్నా?" అనబోయిన బుచ్చిబాబు తమమీద అక్షింతలు వేసి దీవించడానికని తమ దగ్గరకొచ్చిన 'గోడమీది పిల్లి' పత్రికా విలేఖరి, 'ఏ ఎండకాగొడుగు' పత్రికా ఎడిటర్ రావడంతో ఆగిపోయాడు.

శోభనం గది గుమ్మం వరకు అమ్మలక్కలు జోకులేస్తూ వెంట రాగా సిగ్గుపడుతూ తలొంచుకుని మెల్లగా నడుచుకుంటూ వచ్చిన సుందరి గదిలో అడుగు పెట్టీ పెట్టగానే చటుక్కున తలుపులు మూసి శోభనం బెడ్‌మీద కూర్చుని తననే తదేకంగా చూస్తున్న బుచ్చిబాబు దగ్గరకు కంగారుగా వచ్చి సడన్‌గా అంది "ఇంకా ఐదే ఐదు నిమిషాలు టైముంది" అంటూ,

"ఏమిటి? శోభనం ముహుర్తానికా?" కంగారును కప్పిపుచ్చుకుంటూ అడిగాడు బుచ్చిబాబు ఎంతో ఆనందంగా.

"కాదండి.. 'చాంతాడు' డైలీ టి.వి. సీరియల్ స్టార్టు కావడానికి" అంటూ పక్కనే వున్న టి.వి. ఆన్ చేసింది. టి.వి.లో 'కొబ్బరి నూనె' ఎడ్వర్‌టైజ్‌మెంటేదో వస్తోంది.

"చాంతాడు సీరియలంటే నీకంత ఇష్టమా?" అడిగాడు బుచ్చిబాబు సుందరినే తమకంగా చూస్తూ.

"చాంతాడు సీరియల్ వీరాభిమానినండి నేను" ఎంతో గొప్పగా అంది సుందరి.

"ఎప్పట్నుండి?" అడిగాడు బుచ్చిబాబు బోల్డు ఆనందపడి పోతూ.

"మా అక్కయ్య.. అదేనండి.. మా పెదనాన్నగారమ్మాయి డెలివరీకోసం హాస్పిటల్లో జాయినైనప్పట్నుండి.."

"మీ అక్కయ్య డెలివరీకి, చాంతాడు సీరియల్‌కి కనెక్షనేంటి?" అడిగాడు బుచ్చిబాబు పిచ్చి చూపులు చూస్తూ.

"నొప్పుల్తో బాధపడుతున్న మా అక్కయ్యకు పెద్ద ఆపరేషన్ పడుతుందన్నారు డాక్టరుగారు. అవసరం లేదన్నారు మా బావగారు. 'డాక్టరు - నువ్వా? నేనా?' అంటూ కోప్పడ్డారు డాక్టరుగారు. 'పావుగంట నాకు టైమివ్వండి' అంటూ బావగారు, అక్కయ్య వున్న రూమ్‌లో కలర్ టీ.వి. ఏర్పాటు చేయించారు. అంతే.. అక్కయ్య చాంతాడు సీరియల్ చూస్తూ చూస్తూ ఆపరేషన్ లేకుండా సునాయాసంగా ప్రసవించింది ఇద్దరు కవలల్ని" అంది గొప్పగా.

"అప్పుడు డాక్టరుగారేం చేశారు?"



# ఆడాళ్లూ మీకు జోహార్లు




కాకాని కమల

**పూ**ర్వం భర్తతోనో, అత్తతోనో, ఆడపడుచుతోనో గొడవపడి, ఆత్మహత్యలు చేసుకునే ఇల్లాళ్ళ సంఖ్య అధికంగా వుండేది. మగవాళ్ళు తెలుసుకోలేకపోతున్నారుగాని, భార్య విలువ చాలా గొప్పది. ఆడవాళ్ళు సహనంగా వుండటానికి అలవాటు పడిపోవటంతో మగవాళ్ళ ఆటలు సాగుతున్నాయి. మాట్లాడితే 'నీ పుట్టింటికిపో - నీకు విడాకులు ఇస్తాను - నేను నిన్ను చూడకపోతే నీ గతి అధోగతే. నేను నిన్ను ఒదిలేస్తే నీకు పరువుండదు. మొగుడు వదిలేశాడు అంటారు' అని బెదిరిస్తూ వుంటారు. కానీ నిజానికి ఆ ఒడ్డుకి ఈ ఒడ్డు ఎంతో, ఈ ఒడ్డుకి ఆ ఒడ్డు

## రోజులు మారాయి

అంతే అన్నది సత్యం. భర్త భార్యని వదిలెయ్యటం పాతకాలపు ఆనవాయితీ. కానీ భర్త వ్యవహారం, పద్ధతి నచ్చకపోతే ఆడవాళ్ళు భర్తని, ఇల్లు వాకిలి వదిలి పోతున్నారు. లేదా పోలీసులకి కంప్లయింట్ చేస్తున్నారు. హాయిగా పుట్టింటికి పోయి వాళ్ళ బ్రతుకు వాళ్ళు బ్రతుకుతున్నారు. 'వాడ్ని పెళ్లాం వదిలేసింది' అన్న ఒక్క మాట చాలు, ఆ భర్త పరువు పోతుంది. వాడు ఆత్మహత్య చేసుకుంటాడు. అలాంటిదే ఒక సంఘటన (15.8.2003) ఘటకేశ్వర్‌లో జరిగింది .

జి. గోపాల్ పాల వ్యాపారి. భార్యతో గొడవపడ్డాడు. దాంతో భార్య అతడికి చెప్పకుండా ఇల్లు విడిచి పోయింది. దాంతో జీవితంపై విరక్తి చెందిన అతడు తలుపులు గడియ వేసుకుని భార్య నైలాన్ చీరతో (!?) ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటకేశ్వర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చూశారా



మరి స్త్రీ ఎంత ఎత్తుకి ఎదిగిందో. ఎప్పుడూ పాతపాటే వినాలంటే బోర్. అందుకే నేటి స్త్రీలు కొత్త పాటలు పాడుతున్నారు. కొత్త రాగాలు ఆలపిస్తున్నారు. సో.. మగధీరులూ కాస్త జాగ్రత్తపడండి. నేను మగాడ్ని భర్తని అని విర్రవీగటం కాస్త తగ్గించండి. ❋

కుతూహలంగా అడిగాడు బుచ్చిబాబు.

"అసలు మత్తుమందు వాడే అవసరమే లేకుండా ఏకంగా ఆపరేషన్ థియేటర్లో పెద్ద కలర్ టి.వి. పెట్టించారట"


"నిజమా?" అంటూ ఆశ్చర్యంతో ఉబ్బితబ్బిబ్బవుతూ అప్పుడే వస్తున్న చాంతాడు సీరియల్ని చూస్తుండిపోయాడు.

ఇంతలో టి.వి.లో ఏదో కొబ్బరినూనె అడ్వర్‌టైజ్‌మెంటు రావడంతో సుందరి చటుక్కున బుచ్చిబాబుని చూస్తూ "కొబ్బరినూనె అడ్వర్‌టైజ్‌మెంట్లు మిగతా సీరియల్స్‌లో కంటే 'చాంతాడు' సీరియల్‌లోనే ఎందుకెక్కువగా వేస్తున్నారండి?" అడిగింది అనుమానంగా.

సడన్‌గా అన్న సుందరి మాటలకు అప్పటివరకు ఊహాలోకంలో సుందరితో డ్యూయెట్లు పాడుకుంటున్న బుచ్చిబాబు ఉలిక్కిపడి ఈ లోకంలోకొస్తూ "నిజంగా నీకు తెలియదా?" అడిగాడు ముద్దుగా పైకి ఎగురుతున్న ఆమె ముంగురుల్ని సవరిస్తూ.

"నా అభిమాన చాంతాడు సీరియల్ మీదొట్టండి.. తెలియదు" అంది అమాయకంగా చూస్తూ సుందరి.

"అసలు ఆంధ్రాలో ముఖ్యంగా కోస్తాలో కొబ్బరితోటల రేట్లు ఎందుకు పడిపోయాయో తెల్సా?" అడిగాడు బుచ్చిబాబు సీరియస్‌గా చూస్తూ.




"తెలియదండి"

"డైలీ టి.వి. సీరియల్స్‌వల్లే. ఇంకా గట్టిగా చెప్పాలంటే చాంతాడు సీరియల్ ధాటికి తట్టుకోలేక కొబ్బరినూనె ధర దారుణంగా పడిపోయింది" అన్నాడు ఏదో ఆలోచిస్తూ బుచ్చిబాబు.

"చాంతాడు సీరియల్‌కి, కొబ్బరినూనె ధర పడిపోవడానికీ లింకేమిటండీ?" అడిగింది సుందరి తల గోక్కుంటూ.

"చూశావా? ఈ కాస్తదానికే తల గొక్కుంటున్నావు?"

"అంటే?"

"చాంతాడు సీరియల్‌లో వస్తున్న రకరకాల మలుపులకు, ఏరోజుకారోజు చిత్రవిచిత్రంగా ఎండవుతున్న ఎపిసోడ్ల ధాటికి తట్టుకోలేక ఆంధ్రదేశంలోని అసంఖ్యాక టి.వి. అభిమానులు టెన్షన్‌తో ఒక పక్క తల పీకేసుకుంటుంటే మరో పక్క కొబ్బరినూనె ధర దారుణంగా పడిపోతోంది.."

"అవునండోయ్" అంటూ ఆనందంగా అరుస్తూ చాంతాడును చూస్తుండిపోయింది.

హీరోహీరోయిన్లు పార్కులో కూర్చుని పచ్చగడ్డి పీకుతూ మధ్యమధ్యలో తలగొక్కుంటూ 'స్వీట్ నథింగ్స్' మాట్లాడుకో

ఫోగారు. కొన్ని ప్రేక్షకులకు వినబడేలా, మరికొన్ని రహస్యంగా.

ఇంతలో మరో అడ్వర్‌టైజ్‌మెంటు రావడంతో బుచ్చిబాబుని చూస్తూ "ఈ ఎపిసోడ్ ఎలా ఎండవుతుందో చెప్పగలరా?' అడిగింది సుందరి.

"సడన్‌గా హీరోయిన్ తమ్ముడు అక్కడ ప్రత్యక్షమై 'అక్కా!'.. అంటూ ఓ ట్రాజడీ లుక్కిచ్చి కాసేపు టి.వి. ప్రేక్షకుల్ని టెన్షన్‌కు గురిచేసి బి.పి. పెంచి 'నాన్నాగార్కి హార్టెటాక్!.. హాస్పిటల్లో జాయిన్ చేశారు" అంటూ ఆగి ఆయాసం తీర్చుకుంటాడు తాపీగా.

"ఆ తర్వాతేం జరుగుతుంది?"ఎంతో ఆత్రుతతో అడిగింది సుందరి.

"హార్టెటాకా? ఎప్పుడొచ్చింది? ఎందుకొచ్చింది? ఎలా వచ్చింది? ఏ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు? ఎవరు జాయిన్ చేశారు? ఇక్కడకు హాస్పిటల్ ఎంత దూరముంటుంది? ఇలా రకరకాల ప్రశ్నలతో తను కంగారుపడిపోతూ ప్రేక్షకుల్ని కంగారు పెట్టేస్తుంది. నిజానికా టైములో తిన్నగా అక్కడ్నుండి హాస్పిటల్‌కే వెళ్ళిపోవచ్చు. కానీ సెంటిమెంటు పండకపోతే బాగోదని అలా ప్రేక్షకుల్ని ఏడిపించి ఏడిపించి సస్పెన్సులో ఆనాటి ఎపిసోడ్‌ని ముగిస్తారన్నమాట!"

"అసలిలాటి ఐడియాలు రావడానికి టి.వి. వాళ్ళవి ఎంత గట్టి బుర్రలండి?" అంది సుందరి ఆశ్చర్యంతో.

"టి.వి. వాళ్ళవికాదు ప్రేక్షకులవి గట్టిబుర్రలు. లేకపోతే ఎప్పుడో పేలిపోను టి.వి.వాళ్ళవల్ల" అలా అనలేక నవ్వేసి ఊరుకున్నాడు.

అప్పటికి చాంతాడు సీరియల్ సగం అయింది. తర్వాత వచ్చేది 'జీడిపాకం సీరియల్'. ఆ తర్వాతది 'చీమల క్యూ'.

అప్పుడే శోభనం సంగతి గుర్తొచ్చిన బుచ్చిబాబు ఓరగా సుందర్ని చూస్తూ "రా సుందరీ... టైమవుతోంది" అన్నాడు టేబుల్ మీదున్న పాల గ్లాసును ఆశగా చూస్తూ.

"దేనికి?" అడిగింది సుందరి సీరియస్‌గా.


"శో.. శో..శోభనానికి" అనబోయి ఆమె ముఖంలోని సీరియస్‌నెస్ చూసి వెనక్కి తగ్గాడు. "అసలు ఈ సీరియల్స్‌కి ఇంతటితో ముగింపునిస్తే?" అతని మాటలు పూర్తికాకుండానే "సీరియల్స్ స్టార్టు చెయ్యడం వరకే టి.వి. వాళ్ళ ఇష్టం. వాటిని ఎప్పుడు ఎండ్ చెయ్యాలో ప్రేక్షకులే నిర్ణయిస్తారు. అప్పటివరకు అలా అలా సాగిపోవాల్సిందే" అంది కాస్తంత కోపంగా.

ఇంతలో ఎప్పుడు శోభనం గదిలో మంచం కింద దూరి దాక్కుందోగాని త్రాచుపాము ఒకటి మెల్లగా పాక్కుంటూ బయటికొచ్చి సుందరి కుడికాలిని, బుచ్చిబాబు ఎడమకాలిని కంబైన్డుగా పెనవేసుకుని ఎవరిపని ముందు పట్టాలోననే డౌటుతో కాబోలు సుందర్ని, బుచ్చిబాబుని అదేపనిగా చూస్తుండిపోయింది.

తనకున్న ఒకే ఒక డిఫరెంట్ 'క్వాలిఫికేషన్'తో ఇంతవరకు ఆంధ్ర టి.వి. ప్రేక్షకలోకాన్ని సస్పెన్సుమీద సస్పెన్సుతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ వాళ్ళ ఉసురుపోసుకుంటూ వస్తున్న 'చాంతాడు డైలీ టి.వి. సీరియల్ కథా రచయిత బుచ్చిబాబు' అనుకోకుండా పాముని చూసి బిక్కచచ్చిపోయి పాము తమనేమి చేస్తుందోననే టెన్షన్‌తో ఉక్కిరిబిక్కిరైపోతూ నోట మాట రాక అటువంటి పరిస్థితుల్లో కూడా ఆనాటి తన రియల్ లైఫ్ ఫస్ట్ (నైట్) ఎపిసోడ్ని సస్పెన్సుతో ముంచెత్తడం మరిచిపోలేక పాముని, సుందర్నీ, టి.వి.లో తన చాంతాడును వన్ బై వన్‌గా పిచ్చి చూపులు చూస్తూ సస్పెన్సు ముఖం పెట్టాడు.

✱

## ధ్యానలింగం



తమిళనాడు శివమందిరాలకు ఆలవాలం. 'చిదంబరం, తిరువణ్ణామలై, కుర్తాళం, తెన్‌కాశి' వంటి వివిధప్రాంతాల్లో గల శివాలయాలు ప్రపంచ ఖ్యాతిగాంచినవి.

ఫోటోలోగల 'ధ్యానలింగం', తమిళనాడు లోని కోయంబత్తూరులో వుంది. దీనిని సద్గురు జగ్గి వాసుదేవయోగి నిర్మింపజేశారు. 13 అడుగుల 9 అంగుళాల ఎత్తుగల ఈ అద్భుత ధ్యానలింగం, యోగవిజ్ఞానశాస్త్ర ఆధారంగా నిర్మించబడింది. విచిత్రమేమంటే ఇది అన్ని మతాలకు కేంద్రంగా నిలిచి ఏ ప్రత్యేక ఆరాధనా పద్ధతిని పాటించని విశేషలింగం. ఇది పాదరస ఆధారిత ధ్యానలింగం. ఈ తరహా ధ్యానలింగం ప్రపంచంలోనే అతి పెద్దదని అంటున్నారు. 'వెల్లియంగిరి' పర్వతాల కింద నిర్మితమైన ఈ ధ్యానలింగం సందర్శించినంత మాత్రాన ధ్యానశక్తి లభిస్తుందని అంటున్నారు. వారంలోని ఏడు రోజులకు గల ఏడు విశిష్ట శక్తులను ఇది కలిగి వుంది.

ప్రతిరోజూ నాద ఆరాధన, ఓంకార దీక్షలతోబాటు అమావాస్య, పౌర్ణమి ప్రత్యేక ఆరాధన, మహాశివరాత్రి, విశేష ధ్యానయోగము వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

సద్గురు జగ్గి వాసుదేవయోగిగారు 'ఇషాయోగ' సెంటర్ పేరిట వీటిని నిర్వహిస్తున్నారు. వివరాలు కావలసినవారు కోయంబత్తూరు వెళ్ళి, లేదా 91-422- 2651298/141 ఫోన్‌ద్వారా పొందవచ్చు.